Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9441749622, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 231 | హైదరాబాద్ | శనివారం 04 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# భావోద్వేగ ఘట్టం

## నేడు మిడ్జిల్‌కు సీఎం రేవంత్.. తనకు రాజకీయంగా జన్మనిచ్చిన మండలం

### జడ్పీటీసీగా విజయం సాధించి 20 ఏళ్లు.. నేడు కృతజ్ఞతావందన సభ



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

అనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. జడ్పీటీసీగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ సీఎం అయ్యారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ రేవంత్‌రెడ్డి చర్చనీయాంశంగా మారారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఒడిదొడుకులు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని కేవలం 20 ఏళ్లలో చేరుకున్నారు. ఈ 20 ఏళ్ల ప్రయాణానికి తొలి అడుగు పడింది మాత్రం మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ మండలంలో. తన సొంత మండలం కాకపోయినా.. అక్కడి ప్రజలు ఆయనను తొలిసారి ప్రజాప్రతినిధిని చేశారు. జడ్పీటీసీగా ఆయన మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ నుంచి 20 ఏళ్ల క్రితం సరిగ్గా జులై 4న ఎన్నికయ్యారు. అక్కడి నుంచి ప్రారంభించిన ఆయన రాజకీయ ప్రస్థానం ఎన్నో మలుపులు తిరిగి రాష్ట్రముఖ్యమంత్రిని చేసింది. అయితే, తనకు రాజకీయంగా జన్మనిచ్చిన మిడ్జిల్ మండలానికి ఎంతో కొంత చేయాలని, అక్కడి ప్రజల ఆశీర్వాదం తీసుకోవడంతో పాటు వారికి కృతజ్ఞతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన మిడ్జిల్‌లో శనివారం కృతజ్ఞతావందన సభ నిర్వహించనున్నారు.

**జనరల్ సీటు నుంచి..**

సీఎం రేవంత్‌రెడ్డి సొంత మండలం మహబూబ్‌నగర్ జిల్లా వంగూరు. కానీ రిజర్వేషన్ అనుకూలించలేదు. దీంతో ఆయన 2006లో జనరల్ సీటు అయిన మిడ్జిల్ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. టీడీపీ, బీజేపీ, కమ్యూనిస్టుల మద్దతుతో జడ్పీటీసీగా విజయ బావుటా ఎగరేశారు. ఆ గెలుపే ఆయన రాజకీయ జీవితానికి బలమైన పునాది వేస్తూ పెద్ద మలుపు తిప్పింది. ఆ తర్వాత స్వతంత్ర ఎమ్మెల్సీగా గెలుపొందారు. అనంతరం తెలుగు దేశం పార్టీ తరఫున రెండుసార్లు (2009, 2014) కొడంగల్ ఎమ్మెల్యేగా, 2019లో మల్కాజిగిరి ఎంపీగా, 2023లో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి అంచెలంచెలుగా ఎదిగారు. ఈ ప్రయాణంలో రాజకీయంగా తనకు తొలి పట్టం కట్టిన మిడ్జిల్ ప్రజలను ఆయన మరిచిపోలేదు.

**ఆశీర్వాదం కోసం..**

తనకు రాజకీయంగా జన్మనిచ్చిన మిడ్జిల్ మండల ప్రజల ఆశీర్వచనాలు మళ్లీ తీసుకోవాలనే ఉద్దేశంతో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ ఆ ప్రాంతానికి వెళ్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు కాంగ్రెస్

- మిగతా 2వ పేజీలో



# జూపల్లీ.. నీకు చీము నెత్తురుందా?

సవాల్ విసిరి తోక ముడిచావు..

ఇప్పుడేమో ప్రెస్‌క్లబ్‌కు.. అంటున్నావు

అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ఎవరివి?

గోల్ కొడదామని సెల్ఫ్‌గోల్ చేసుకున్నారు

దమ్ముంటే పదవికి రాజీనామా చెయ్

మంత్రి జూపల్లిపై హరీశ్‌రావు ఫైర్

సంగారెడ్డి, జూలై 3 : 'జూపల్లి.. బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్ర అప్పులపై చర్చకు సవాల్ విసిరావు. చివరికి చర్చకు రాకుండా తోకముడిచావు. నీకు నిజంగా చీము, నెత్తురు ఉంటే వెంటనే మంత్రి పదవికి రాజీనామా చెయ్' అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్

- మిగతా 2వ పేజీలో



# అప్పటివరకు సింధు జలాలు వదలబోం: ఎంఈఏ

సింధు జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఉగ్రవాదం (ఎవతీతీశీతీఱంఎ) విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తేల్చి చెప్పింది. సింధు జలాల నియంత్రణకు భారత్ యత్నిస్తోందని.. పాక్‌లోకి

- మిగతా 2వ పేజీలో



# రామమందిర విరాళాల చోరీ బాధాకరం

నిధుల దుర్వినియోగం మనోభావాలను గాయపరిచింది

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత రావాలి

నిధుల విషయంలో జవాబుదారీతనం ఉండాల్సిందే

ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలె

న్యూఢిల్లీ, జూలై 3: అయోధ్య రామ మందిర విరాళాలు చోరీకావడం చాలా బాధాకరమని, ఇది భక్తుల మనోభావాలను గాయపరిచిందని (ఆర్‌ఎస్‌ఎస్) స్వయం సేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలె విచారం వ్యక్తంచేశారు. రామ మందిరమంటే,

- మిగతా 2వ పేజీలో

# హోటళ్లలో హైజీన్ జీరో!



దేశంలో హైదరాబాద్‌దే చివరి స్థానం.. బ్రాండెడ్ హోటళ్ల కిచెన్లూ అంతే

టాప్ రెస్టారెంట్లలో కుళ్లిన మాంసం.. చర్యలకు ప్రభుత్వం శ్రీకారం

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్ సహా ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహిస్తున్న మెరుపు దాడులు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. బ్రాండ్ ఇమేజ్ ఉండి, ప్లేట్ బిర్యానీకి వందల రూపాయలు వసూలు చేసే హైదరాబాద్‌లోని కొన్ని లగ్జరీ, ప్రముఖ హోటళ్ల కిచెన్లు అత్యంత నాసిరకంగా, అనారోగ్యానికి కారణమయ్యేలా ఉండటం షాక్‌కు గురిచేస్తోంది. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ వంటి ఐటీ కారిడార్ ఏరియాల్లోని పలు టాప్ రెస్టారెంట్లలో కుళ్లిన మాంసం, కాలం చెల్లిన ఫుడ్ కలర్స్, ఫ్రీజర్లలో బొద్దింకలు, పురుగులు పట్టడం వంటి దారుణాలను టాస్క్ ఫోర్స్ బట్టబయలు చేసింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విడుదల చేసిన జూన్ 2026 నివేదిక

- మిగతా 2వ పేజీలో

## బీఆర్‌ఎస్ సర్కారు అప్పులు 8లక్షల కోట్ల పైమాటే..

# వాస్తవం కాదా?



బీఆర్‌ఎస్ హయాం రుణాల చిట్టా మా వద్ద ఉంది

మా ప్రభుత్వం వచ్చాక అసలు, వడ్డీతో కలిపి 2,08,681 కోట్లు చెల్లించాం..

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో ఇప్పుడు మాపై నిందలెందుకు?

కేటీఆర్, హరీశ్‌రావు అబద్ధాలను ప్రచారం చేస్తున్నరు: భట్టి

హైదరాబాద్, జూలై 3 : 'ఎఫ్ఆర్బీఎం పరిమితికి లోబడి కొన్ని రుణాలు, కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న ప్రభుత్వ గ్యారంటీ రుణాలు ఇంకొన్ని.. వాటితోపాటు ఉద్యోగుల పెం డింగ్ బిల్లులు, డిస్కంల బాకీలన్నీ కలిపి పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అయిన అప్పులు రూ.8,21,651 కోట్లు. ఆ అప్పులు వాస్త వం కాదా?' అని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రశ్నించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి శు క్రవారం హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అప్పుల జాబితా అంతా తమ వద్ద ఉందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో ఇప్పుడు తమపై బురద చల్లాలని చూస్తున్నారని మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. స్థాయి అనేది పుట్టుకను బట్టి రాదని, ప్రజాజీవితంలో పోషించేపాత్రను బట్టి వస్తుందని దుయ్యబట్టారు. చేసేదంతా చేసి ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురదజల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలను అస్త్రాలుగా

- మిగతా 2వ పేజీలో



ప్రజలను మోసగిస్తున్న

# కాంగ్రెస్ సర్కార్

రాజ్యాంగాన్ని కాంగ్రెస్ గౌరవించడం లేదు

- 2లో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన.. కేవలం మాటల పాలనే.. సాగిస్తున్నాడు

కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని చెప్పడం లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



# రోషం, పౌరుషం ఉంటే రాజీనామాకు సిద్ధమని చెప్పాలి

## హరీశ్, కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్

మాటల గారడీ ఆపి దమ్ముంటే చర్చకు రండి.. పాలమూరు పౌరుషమే నాది

తోకముడిచేది లేదు.. అప్పుల లెక్కలపై మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టీకరణ

హైదరాబాద్, జూలై 3 : 'నాది పాలమూరు పౌరుషమే! గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, బకాయిలపై నేను చేసిన వ్యాఖ్యలు, లెక్కలకు కట్టుబడి ఉన్నా. అబద్ధమని రుజువు చేస్తే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావు సిద్ధమేనా? వారికి రోశం, పౌరుషం ఉంటే రాజీనామాకు సిద్ధమని చెప్పాలి. మాటల గారడీ ఆపి దమ్ముంటే సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు చర్చకు రావాలి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. లేకుంటే బీఆర్‌ఎస్ సిగ్గు తప్పిన పార్టీగా

- మిగతా 2వ పేజీలో

# భావోద్వేగ ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుగా ఊరుకొండ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నేతలు, అభిమానులు, ఆనాటి పెద్దలకు ఏర్పాటు చేసే ఆత్మీయ విందులో అందరితో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారు. మిడ్జిల్ సమీపంలో ఆనాటి లీడర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. సీఎం సభ నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డికి తొలి గెలుపునిచ్చిన నేలపై నిలబడి కృతజ్ఞతలు చెప్పబోతున్న ఈ కార్యక్రమం, రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో భావోద్వేగ ఘట్టంగా నిలవనుంది.

# హెూటళ్లలో హైజీన్ జీరో!

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం.. కొన్ని ప్రముఖ రెస్టారెంట్ల హైజీన్ స్కోర్ కేవలం 18 శాతం నుండి 35 శాతం మధ్యే ఉండటం ఇక్కడి తీవ్రతను సూచిస్తోంది.

**25 వేల లైసెన్స్ హెూటళ్లు**

ఎఫ్ఎస్ఎస్ఏఐ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. దేశంలోని మెట్రో నగరాల్లో ఫుడ్ హైజీన్ రేటింగ్స్ పొందడంలో హైదరాబాద్ అత్యంత చివరి స్థానంలో నిలిచింది. నగరంలోని సుమారు 25 వేల లైసెన్స్ హోటళ్లలో కేవలం 2 శాతం 361 హోటల్లు మాత్రమే ఈ రేటింగ్స్ కలిగి ఉన్నాయి. ప్రస్తుతం అధికారులు తనిఖీలు చేసి ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు ఇవ్వడం లేదా స్వల్ప జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారు. అయితే అత్యంత శుభ్రమైన ఆహారాన్ని ప్రజలకు అందించేందుకు హోటళ్లపై ఎలాంటి కఠినమైన చర్యలు తీసుకుంటారు? భవిష్యత్తులో ఎలాంటి స్పష్టమైన నిబంధనలు పెడతారు? అనే దానిపై ఇంకా పూర్తి స్థాయి క్లారిటీ రాలేదు. కేవలం సోదాలు చేసి వదిలేస్తే.. అధికారులు వెళ్లిన రెండు రోజులకే హోటల్ యాజమాన్యాలు మళ్లీ పాత పద్ధతిలోనే అపరిశుభ్ర వాతావరణాన్ని కొనసాగిస్తున్నాయని సోషల్ మీడియాలో నెటిజన్లు పెదవి విరుస్తున్నారు.

**చర్యలు చేపటాల్సిందే..**

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ రెస్టారెంట్లు దారికి వచ్చేలా ప్రభుత్వం సరికొత్త కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు ఎఫ్ఎస్ఎస్ఏఐ హైజీన్ రేటింగ్ విధానం కేవలం ఐచ్ఛికం గా మాత్రమే ఉంది. దీనివల్ల చాలా హోటళ్లు సర్టిఫికేషన్ తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. దీనిని నియంత్రిస్తూ.. రాబోయే రోజుల్లో ప్రతి చిన్న, పెద్ద హోటల్ తమ ఎంట్రన్స్ వద్ద కస్టమర్లకు స్పష్టంగా కనిపించేలా ఫుడ్ హైజీన్ స్కోర్ కార్డ్ లేదా స్టార్ రేటింగ్‌ను ప్రదర్శించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాల పర్వం ముగిసిన తర్వాత రెండో దశ యాక్షన్ ప్లాన్ కింద.. నిబంధనలు పదే పదే ఉల్లంఘించే హోటళ్ల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు, సదరు యాజమాన్యాలపై నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చట్ట సవరణలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే, స్కూల్ కల్చర్, పబ్లిక్ మెస్‌లలో క్వాలిటీ కంట్రోల్ కోసం ప్రతి జోన్‌కు ఒక ప్రత్యేక మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెస్తున్నారు. నిరంతర నిఘా, కఠినమైన జరిమానాలు డిజిటల్ రేటింగ్స్ సిస్టమ్‌ను అనుసంధానించడం ద్వారానే హైదరాబాద్ ప్రజల ఆరోగ్యానికి పూర్తి భద్రత చేకూరుతుందని భావిస్తున్నారు.

# అప్పటివరకు సింధు జలాలు వదలబోం: ఎంఈఏ

(మొదటి పేజీ తరువాయి)

చుక్క నీరు కూడా ప్రవహించకుండా పొరుగు దేశ ప్రధాని (మోదీని ఉద్దేశిస్తూ) అడ్డుకుంటున్నారని ఇటీవల పాక్ మంత్రి ముసాదిక్ ఆరోపించారు. తమ నీటి హక్కులకు ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరో మంత్రి అతావుల్లా తరార్ మాట్లాడుతూ.. నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఈ క్రమంలోనే విదేశాంగ శాఖ దీటుగా స్పందించింది.

**అఫ్గాన్ దాడులను ఖండించిన విదేశాంగ శాఖ**

అఫ్గానిస్థాన్ (ూటన్స్త్రఘ్ధుఅఱర్ఘఅ)పై పాకిస్థాన్ సైనిక దాడులను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. అఫ్గాన్ సార్వభౌమత్వానికి భారత్ మద్దతు కొనసాగిస్తుందని రణధీర్ జయస్వాల్ పునరుద్ఘాటించారు. మానవతా సాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఆ దేశంతో సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు.

**వెనెజువెలాలో భారత నావికుడి మృతిపై దర్యాప్తు..**

ఇటీవల వెనెజువెలాలో అనుమానాస్పద స్థితిలో భారత నావికుడు రాకేశ్ చౌహాన్ మృతిచెందిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. మృతదేహంలో అవయవాలు మాయం కావడం గురించి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది.

# రామమందిర విరాళాల చోరీ బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఒక ఆలయం కాదని, వందల ఏళ్ల నుంచి హిందువుల విశ్వాసాలకు, నమ్మకాలకు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. ఎన్నోతరాల భక్తుల త్యాగాలు, బలిదానాలతోనే ఆలయ నిర్మాణ కల సాకారమైం దంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అంత పవిత్రమైన చోట విరాళాలు దుర్వినియోగం కావడం తమను కలచివే సిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. న్యూఢిల్లీ నుంచి శుక్రవారం ఆయన ఓ వీడియో ద్వారా స్పందిస్తూ.. ఆలయ నిధులు మళ్లించిన వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత రావాలని, నిధుల విషయంలో పూర్తి జవాబు దారీతనం తీసుకురావాల్సి ఉందని డిమాండ్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ద్వారా సమగ్ర దర్యాప్తు పూర్తయిన తర్వాత, దోషులుగా తేలినవారికి కోర్టులు కఠినమైన శిక్షలు విధించేలా చూడాల్సి ఉందని తెలిపారు. దర్యాప్తు సంస్థలు త్వరలోనే నిందితులను పట్టుకుంటాయనే ఆశాభావం వ్యక్తంచేశారు. చోరీ అంశాన్ని దర్యాప్తు అధికారులు సాధారణ విషయంగా కాకుండా, అసాధారణ అంశంగా పరిగణించాలని హోసబలె నొక్కిచెప్పారు. కేసును సత్వ రం ఛేదించి భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ఆర్థిక నిర్వ హణ పద్ధతులు, లోపాలు లేని పారదర్శకమైన విధానాల ద్వారా ట్రస్ట్ తిరిగి ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందనే నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ఆలయ పరిసరాల్లో పవిత్రమైన, ఆధ్యాత్మికమైన వాతా వరణాన్ని నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం దర్యాప్తు వేగం గా జరుగుతున్నందున హిందూ సమాజమంతా సంయమనం పాటించాలని సూచించారు. హిందూ ధర్మాన్ని, భక్తుల నమ్మకాలను కించపరిచేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ దురదష్టకర చోరీ ఘట నను అడ్డం పెట్టుకుని సమాజంలో విభేదాలు సృష్టించాలనుకుంటున్నాయని దుయ్యబట్టారు. భక్తులంతా ఐక్యంగా ఉండి ఆ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విజ్ఞప్తి మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జూపల్లీ.. నీకు చీము నెత్తురుందా?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. శుక్రవారం సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రుల అబద్ధాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. 'మొన్న సవాల్ విసిరి, నిన్న తోక ముడిచి నాకు వాట్సాప్‌లో ఒక ఉత్తరం పెట్టిండు. పూటకో సవాలు, రోజుకో అడ్రస్ లెక్క ఉంది జూపల్లి సంగతి. మొదలేమో తెలంగాణ భవన్ అన్నడు, తర్వాత అమరవీరుల స్థూపం అన్నడు.. ఇప్పుడేమో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ అంటున్నాడు' అని విమర్శించారు. 2023 డిసెంబర్ నుండి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ.1,86,087 కోట్లు అయితే.. ఆయన నాకు రాసిన ఉత్తరంలో రూ.1,77,058 కోట్లు అని చెప్తుండు. మరి ఆ రూ.10 వేల కోట్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. మార్చి 18, 2026 నాడు అసెంబ్లీలో నేను గట్టిగా నిలదీస్తే రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం 27 నెలల్లో చేసిన అప్పు రూ.3,47,294 కోట్లు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పిండు. ఇందులో ఏది నిజమో చెప్పాలన్నారు. నాలుగు నెలల కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది నిజమా? మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పింది నిజమా? అని ప్రశ్నించారు. నువ్వు కాదు, మీ ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, మొత్తం మీ క్యాబినెట్‌ను కూసోబెట్టి నిండు అసెంబ్లీలో బీఆర్ఎస్ చేసిన అప్పు 4 లక్షల కోట్లే అని నిరూపించి మీ అబద్ధాలను కడిగి పారేశానని చెప్పారు. కాగ్ రిపోర్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 4.15 లక్షల కోట్లు అని అసెంబ్లీలో చెప్పిందని గుర్తు చేశారు. అప్పులపై కాంగ్రెస్ మంత్రులు గోల్ కొడుదాం అనుకుంటే సెల్ఫ్ గోల్ అయిపోయింది. ఇప్పుడు డ్యామేజ్ కంట్రోల్ మొదలు పెట్టంద్రు. అందులో కూడా పప్పులో కాలు వేశారని ఎద్దేవా చేశారు.

**సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల గురించి ఏనాడైనా మాట్లాడారా?**

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల గురించి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా మాట్లాడారా? అని హరీశ్‌రావు నిలదీశారు. మీ నియోజకవర్గాల్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు ఇస్తున్నారని.. మా సంగారెడ్డి జిల్లాకు, మా రైతులకు ఉపయోగపడే సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు ఎందుకు నిధులివ్వడం లేదని ప్రశ్నించారు. నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు, పాదయాత్రలు చేపడుతామని హెచ్చరించారు. అదే విధంగా సంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్‌కు తాగునీరు అందించే సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ఉన్న భూములనే లాక్కుంటుందని ఆరోపించారు. ఒక్క సంగారెడ్డిలోనే 700 ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కునే కుట్ర జరుగుతోందన్నారు. ఎకరం రూ. 3 కోట్లు ఉంటే రూ. 40 లక్షలు ఇస్తామని గిరిజనులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం మల్లన్నసాగర్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు, మూసీకి నీళ్లు వెళ్తున్నాయంటే కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషేనని పేర్కొన్నారు. కేసీఆర్ ఆశీర్వాదంతో సదాశివపేట నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో మంజూరైన ఎస్డీఎఫ్ నిధులను వెనక్కి తీసుకుందని ఆరోపించారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్కారు అప్పులు 8లక్షల కోట్ల పైమాటే..

# వాస్తవం కాదా?

(మొదటి పేజీ తరువాయి)

మార్చుకుని, గోబెల్స్ ప్రచా రానికి పాల్పడుతున్నారని నిప్పులు చెరిగారు. ఇప్పటివరకు తాము సంయమనం పాటించామని, ఇకపై ఉపేక్షించబోమని హెచ్చరించారు. హరీశ్‌రావు, కేటీఆర్ అబద్ధాలను పోగేసి ప్రచారం చేయ డమే తప్ప, ప్రజలకు తమ పాలనలో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. అబద్ధాల పునాదులపై ఏ ఆర్థిక వ్యవస్థను నిర్మించలేమని, వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా అప్పులపై శ్వేతపత్రం విడుదల చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో అప్పులకు సంబంధించి కేవలం రెండున్నరేళ్లలోనే ప్రజాప్రభుత్వం రూ.2,08,681 కోట్లను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు చెల్లించిందని స్పష్టం చేశారు. తమ పాలనలో కేవలం రూ.3 లక్షల కోట్లే అప్పు చేశామని హరీశ్‌రావు అబద్ధాలు చెబితే, మరి రిజర్వ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ఖాతాల నుంచి చెల్లించిన ఆ భారీ మొత్తం దేనికో వారే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన అప్పులను సమర్థంగా నిర్వహించి, రాష్ట్ర ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదన్నారు. ఒకవైపు నెలనెలా ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూనే రైతు భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తూన్నామని వెల్లడించారు. ప్రజాప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్లే.. ఇదంతా సాధ్యమవుతున్నదని వివరించారు. తమ ప్రభుత్వం వచ్చాక, కొత్తగా రూ.1.77 లక్షల కోట్ల అప్పులు మాత్రమే తీసుకొచ్చామని వివరించారు.

**రూ.22 వేల కోట్లు ఆదా చేశాం..**

బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ బ్యాంకుల వద్ద 10 నుంచి 10.5 శాతం వరకు భారీ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చి రాష్ట్రంపై పెనుభారం వేసిందని డిప్యూటీ సీఎం ఆరోపిం చారు. తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఆ అప్పులను డెబిట్ రీస్ట్రక్చరింగ్ ప్రక్రియలోకి తీసుకువచ్చిందని వ్యాఖ్యానించారు. తమ చొరవతో 2025--26 నుంచి 2031-32 మధ్య కాలంలో చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల రుణ భారాన్ని, రూ. 11,915 కోట్లకు తగ్గించామని వివరించారు. దీని ద్వారా రాష్ట్రానికి రూ.22,142 కోట్లు ఆదా జరిగిందని వివరించారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చిన వారు, ఇలాంటి ఆర్థిక నిర్వహణపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల, మిషన్ భగీరథ ప్రాజెక్టుల కోసం కార్పొరేషన్ల పేరుతో భారీగా అప్పులు తీసుకుందని, అప్పట్లో ఆ అప్పులను రైతులే కడతారని, పన్నుల ద్వారా వసూలు చేస్తామని చెప్పారని వెల్లడించారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, వనరులు రాష్ట్రానివేనని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణికి కొత్తగా ఒక్క కోల్ బ్లాక్‌నైనా తీసుకువచ్చారా? అని నిలదీశారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులను భారీగా విస్తరించిన కేసీఆర్ ప్రభుత్వం, వాటికి అవసరమైన బొగ్గు గనులను మాత్రం ఎందుకు సమకూర్చలేదని నిలదీశారు. కేంద్రం వేలం వేసిన కోల్ బ్లాకుల్లో పాల్గొని సింగరేణికి ఆ గనులను ఎందుకు దక్కించుకోలేదని ప్రశ్నించారు. సింగరేణి పరిధిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపడేశారు. సింగరేణి అస్తిత్వం, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకే వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థలో ఎలాంటి అక్రమాలకు తావులేదని, సంస్థ భద్రత కోసం అత్యున్నత స్థాయి జియో-ఫెన్సింగ్ వ్యవస్థ ఉందని స్పష్టం చేశారు. కోయగూడెం, సత్తుపల్లి- వంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి దక్కకుండా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంస్థ పరిధి నుంచి ఒక్క కిలో బొగ్గునా అక్రమంగా బయటకు వెళ్లే అవకాశం లేదని, తెలంగాణ ప్రజల ఆస్తిని, 40 వేల మంది కార్మికుల జీవితాలను దెబ్బతీసేలా ప్రతిపక్షాలు వ్యవహరిం చడం సరికాదని హితవు పలికారు. సంస్థ సొంత బిడ్డ వంటిదని, ఆ సంస్థపై 40 వేల మంది కార్మికుల జీవితాలు ఆధారపడి ఉన్నాయని, సంస్థపై అనవసరంగా అభాండాలు వేయడం తెలంగాణకే నష్టమని అభిప్రాయపడ్డారు.

**అడ్డగోలు విమర్శలు సరికాదు..**

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సౌకర్యాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని ప్రతిపక్ష నేతలు హరీష్‌రావు, కేటీఆర్ రాజకీయ లబ్ధి కోసం దిగజారి మాట్లాడుతున్నారని డిప్యూటీసీఎం మండిపడ్డారు. గత పదేళ్లలో ఇరిగేషన్, రోడ్ల నిర్మాణాల పేరుతో ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచిన మీరు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలు తినే ఆహారానికి గానీ, వారి కాస్మెటిక్ ఛార్జీలకు గానీ రేట్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. పిల్లల కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని, డైట్ ఛార్జీలను ప్రతి నెలా మొదటి వారంలోనే అందేలా స్ట్రీమ్ లైన్ చేశామని, నాణ్యతతో కూడిన దుస్తులు, షూస్, పుస్తకాలను ఓపెన్ టెండర్ల ద్వారా పారదర్శకంగా అందిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష నాయకులుగా కనీస నిబద్ధత, బాధ్యత లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తోందని, నిరాధారమైన ఆరోపణలతో రాష్ట్రాన్ని, సమాజాన్ని ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమాలు ఆపాలని సూచించారు.

## రోషం, పౌరుషం ఉంటే

# రాజీనామాకు సిద్ధమని చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిపోతుందని విమర్శించారు. అప్పులపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వివరంగా లేఖలు రాశానని, హరీశ్ కట్టుకథలతో తిరిగి తనకు లేఖ పంపారని మంత్రి మండిపడ్డారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తా.. అన్నట్లుగా కేటీఆర్, హరీశ్‌రావు తీరు ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నారని, దమ్ముంటే మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై చర్చించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలతో కలిసి మంత్రి జూపల్లి శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వచ్చి మీడియాతో మాట్లాడారు. అంతకుముందు సీఎల్పీలోనూ విలేకరులతో మాట్లాడుతూ.. హరీశ్‌రావు రాసిన లేఖపై జూపల్లి స్పందించారు. ప్రభుత్వం తీసుకున్న అప్పులు మాత్రమే రూ.4.17 కోట్లుగా పేర్కొన్న హరీశ్.. కార్పొరేషన్ల నుంచి తీసుకున్న రుణాలను అందులో పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కోసం తీసుకున్న అప్పులను ప్రభుత్వం చెల్లించకపోతే.. కార్పొరేషన్లు ఎలా చెల్లిస్తాయని ప్రశ్నించారు. అప్పులపై తాను చెప్పే లెక్కలు తప్పని కేసీఆర్‌తో చెప్పించాలని డిమాండ్ చేశారు. తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఎప్పుడు ఎంతెంత అప్పు చేశారో లేఖలో వివరంగా చెప్పానని, హరీశ్‌రావు ఆ వివరాలేవీ లేఖలో పేర్కొనలేదని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్‌కు మాటల గారడీ ఆపి.. దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. వారికి ఏమాత్రం రోషం, పౌరుషం ఉన్నా రాజీనామాకు సిద్ధమని చెప్పాలని డిమాండ్ చేశారు.

**'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్'**

అప్పులపై కేటీఆర్, హరీశ్‌రావు పూటకో మాట మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి మండిపడ్డారు. వారి తీరు 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అసలు వీరు అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, బకాయిలు కలిపి అక్షరాలా రూ.8,21,651 కోట్ల అప్పు చేశారని మంత్రి మరోమారు ఉద్ఘాటించారు. వాస్తవాలు తేల్చడానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు తాను లేఖ రాస్తున్నట్లు జూపల్లి వెల్లడించారు. ఈ లేఖను వాట్సాప్, ఈఖు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపుతున్నా. నేను చెప్పిన లెక్కలకు కట్టుబడి రాజీనామాకు సిద్ధమయ్యా. మరి నేను చెప్పింది అబద్ధమైతే మీరు ఏం చేస్తారో రాతపూర్వకంగా చెప్పాలి? ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా, లేక కేసీఆర్ తన పార్టీని రద్దు చేస్తారా? అని పేర్కొన్నారు. తనకు పదవుల కంటే ఆత్మగౌరవమే ముఖ్యమని, గతంలో ఆత్మగౌరవం కోసమే ప్రభుత్వ ఉద్యోగానికి, ఆ తర్వాత మంత్రి పదవికి కూడా రాజీనామా చేశానని మంత్రి జూపల్లి గుర్తుచేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయారని, నేను మంత్రి పదవికి రాజీనామా చేశాకే బీఆర్ఎస్‌కు ఆరు సీట్లు వచ్చాయన్నారు. ఎన్నికల ముందు ఔటర్ రింగ్ రోడ్డు లీజును అడ్డగోలుగా అమ్మి వచ్చిన డబ్బుల్లో కేవలం రూ.5,800 కోట్లు మాత్రమే రైతుబంధు కింద చెల్లించారని ఆరోపించారు.

## ప్రజలను మోసగిస్తున్న

# కాంగ్రెస్ సర్కార్

**రాజ్యాంగాన్ని కాంగ్రెస్ గౌరవించడం లేదు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన.. కేవలం మాటల పాలనే.. సాగిస్తున్నాడు**

**కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని చెప్పడం లేదు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



నల్లగొండ, జూలై 3: ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తోందని, రాజ్యాంగాన్ని కాంగ్రెస్ గౌరవించడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్ కేవలం మాటల పాలన మాత్రమే సాగిస్తున్నాడని విమర్శించారు. కేంద్ర సహకారం తీసుకుని కూడా సీఎం చెప్పడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపై గౌరవం లేదని పైగా బీజేపీపైనే విమర్శలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించేది బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీకి నేటికీ పశ్చాత్తాపం లేదని, క్షమాపణ చెప్పలేదని చెప్పారు. గురుకులాల పేరుతో రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని, నేటికీ సొంత భవనాలు లేవని, కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాని ఆరోపించారు. గురుకులాల్లో వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని, విద్యార్థులకు రూ.12 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీ ఉందన్నారు. కేంద్రం సహకారంతోనే రాష్ట్రంలో జాతీయ రహదారులు, అమృత్ పథకం కింద పట్టణాలకు తాగునీటి వసతికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. కేంద్రం సహకారం తీసుకొని కూడా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం లేదన్నారు. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని నల్లగొండలో తాగునీటి కోసం కేంద్రం రూ.83 కోట్లు ఇస్తే సీఎం శంకుస్థాపన చేశారని, మొన్నటి సభలో ఈ విషయం రేవంత్‌రెడ్డి చెప్పలేదన్నారు. జిల్లాలో నిర్మించిన జాతీయ రహదారులు, ఎఫ్‌సీఐ గోదాములు, కనిపించడం లేదా అని ప్రశ్నించారు. శుక్రవారం నల్లగొండలో బీజేపీ నాయకుడు చింత సాంబమూర్తి రాసిన 'ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధుల' పుస్తకం ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. ఎమర్జెన్సీ కాలంలో జిల్లాలో అనేకమంది జైలుకు వెళ్లారని, అనేక పోరాటాలు చేశారని, అవమానపడ్డా రని, వేధింపులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీ బీ జీ రాం జీ (వికసిత్ భారత్ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ్) రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం అభినందనీయమని, కానీ మళ్లీ కోర్టుకు వెళ్దామనడం అంటే.. ఈ పథకాన్ని అమలు చేసేందుకు వారికి ఇష్టం లేనట్టుగా కనిపిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా పేదల ఆర్థిక జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మాధగోని శ్రీనివాస్‌గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, రవికుమార్‌గౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతిని, పాలనా వైఫల్యాలను ఎండగడుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ రెండు పార్టీలు కెమెరాల ముందు పోట్లాడుకున్నట్లు నటించి, తెరవెనుక కాపాడుకుంటున్నాయని విమర్శించారు. ఆయా పార్టీల తీరు బిగ్‌బాస్ రియాల్టీ షోను తలపిస్తుందన్నారు. గురుకుల టెండర్లు, అవినీతి, పాలనా వైఫల్యా లతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిన ఈ రెండు పార్టీల బండారాన్ని ఆధారాలతో సహా బయటపెడుతామని పేర్కొన్నారు.

వాస్తవాలు, గణాంకాలను ప్రజల ముందు ఉంచడమే కాకుండా తెంలగాణ అభివృద్ధికి కేంద్రం అందించిన సహకారాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో వివిధ అభివృద్ధి పథకాల కింద రూ.13లక్షల కోట్లకు పైగా కేటాయించిందన్నారు. అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావడమే మార్గమని ఉద్ఘాటించారు. ఆ రెండు పార్టీల 'డబుల్ ఎలిమినేషన్'(రాజకీయంగా అంతం) తథ్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరును విమర్శిస్తూ శుక్రవారం ఎక్స్ వేదికగా రాంచందర్‌రావు ట్వీట్ చేశారు.



## గోశాలలో 300 కోడెలు, ఆవులకు లంపీ స్కిన్ వ్యాక్సినేషన్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ ) జులై 03**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తిప్పాపూర్ గోశాలలో సుమారు 300 కోడెలు, ఆవులకు లంపీ స్కిన్ డిసీజ్ వ్యాధి నివారణ కోసం శుక్రవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రామకృష్ణ, డా. దీప్తి, ఎల్ఎస్ఏ రమేష్, వీఏ శంకర్ గౌడ్, గోశాల వీఏ వంశీ పాల్గొని పశువులకు వ్యాక్సిన్లు అందించారు. ఈ సందర్భంగా డా. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పశువుల్లో లంపీ స్కిన్ డిసీజ్ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతులు, పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోశాల సూపరింటెండెంట్ విజయ్ కుమార్, గొట్టం రవి, శ్రీనివాస్, గోపాలమిత్రలు రామిరెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎం పీ ఓ శ్రీనివాస్ ను శాలువ తో సత్కరించిన గొల్లపల్లి సర్పంచ్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 03**

నెన్నల మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీని సందర్శనకు వచ్చిన ఎంపిఓ శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించిన సర్పంచ్ జాడి లక్ష్మి ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి సాయి తేజ, మాజీ సహకర సంఘం చైర్మన్ ఇంధురి రమేష్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, లింగంపల్లి రాజేష్, బుద్దర్ది పోషం, ధర్మరాజుల భూమయ్య, జిపి సిబ్బంది తదిరులు పాల్గోన్నారు.




## కల్లూరులో స్వచ్ఛ భారత్ మిషన్ అవగాహన కార్యక్రమం

- నాలుగు రకాల చెత్త వేరు చేయాలని ప్రజలకు సూచన

**కోరుట్ల జూలై 3 (ప్రజాతీర్పు)**

స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఫేజ్-2లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి చెత్త సేకరణతో పాటు నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా సేకరించి డస్ట్‌బిన్లలో వేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల ఎంపీడీవో వోదెల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, చెత్త వర్గీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామస్థులు ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక జాగ్రత్త వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీకి అందించాలని సూచించారు. ఎస్‌డబ్ల్యూఎం నిబంధనలు--2026 ప్రకారం ఆకుపచ్చ డస్ట్‌బిన్‌లో తడి చెత్త, నీలం డస్ట్‌బిన్‌లో పొడి చెత్త, ఎరుపు డస్ట్‌బిన్‌లో శానిటరీ వ్యర్థాలు, నలుపు డస్ట్‌బిన్‌లో బ్యాటరీలు, బల్బులు, గడువు తీరిన మందులు, ఈ-వేస్ట్ వంటి ప్రత్యేక జాగ్రత్త వ్యర్థాలను వేయాలని వివరించారు. అదేవిధంగా, కల్లూరు గ్రామంలో నాలుగు రకాల చెత్తను సక్రమంగా వేరు చేసే ఉత్తమ గృహాలు, స్వచ్ఛ కార్యకర్తలకు ఎంపీడీవో చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్నేని లత--రమేష్, ఉప సర్పంచ్ జంగా స్వామి, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేని శైలజ, సంకే స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్ది రాజు, పంచాయతీ కార్యదర్శి సరిత, గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మున్నూరు కాపు సంఘం అండగా నిలుస్తుంది

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, రేకులు అందజేత
- సేవా కార్యక్రమాలను జి యూల్లా వ్యాప్తంగా విస్తరిస్తాం: జడల సురేందర్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 3**



నిరుపేద మున్నూరు కాపు కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా జిల్లా మున్నూరు కాపు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ స్పష్టం చేశారు. అకాల వర్షాలతో ఇల్లు కోల్పోయిన అందుగులపల్లి గ్రామానికి చెందిన కామ వెంకన్న, సుగుణ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత జూన్ నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా బాధితుల ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో వారు నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మున్నూరు కాపు సంఘం సభ్యుల సహకారంతో సుమారు రూ.35 వేల మేర నిధులు సేకరించి ఇంటి మరమ్మతులకు అవసరమైన రేకులను అందించడంతో పాటు రూ.6 వేల నగదును బాధిత కుటుంబానికి అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నిరుపేద మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమానికి సంఘం కట్టుబడి ఉంటుందని చెప్పారు. క్లిష్ట పరిస్థితుల్లో కుల బాంధవులను ఆదుకునేందుకు సభ్యులు పెద్దమనసుతో స్పందించడం అభినందనీయమన్నారు.

### సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజయ్య మాట్లాడుతూ, సంఘం సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండల శాఖల ద్వారా సమాచారం అందిన నిరుపేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలు, విద్యార్థుల చదువులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే దిశగా జిల్లా సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా స్థానిక సంఘ పెద్దల ద్వారా సమాచారం అందించాలని, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమిరిశెట్టి రామస్వామి పటేల్, బండారు రామ్మూర్తి పటేల్, స్వామి వివేక్ పటేల్, జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్ పటేల్, జక్కుల రాజేశం పటేల్, ఉప్పు రాజ్‌కుమార్ పటేల్, అమిరిశెట్టి పూర్ణచందర్ పటేల్, జాపతి రాజేష్ పటేల్, కొట్టే రవి పటేల్, మల్క విక్రాంత్ పటేల్, జంబు పటేల్, పూదరి కార్తీక్ పటేల్, అందుగులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అదువాల మల్లయ్య పటేల్, గ్రామ నాయకులు అదువాల శ్రీను పటేల్, అదువాల రామన్న పటేల్, మామిడి అజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ కి సన్మానం

దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట జూలై 03 (ప్రజాతీర్పు)**

ఇల్లంతకుంట మండలానికి నూతనంగ బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ మనోజ్ కుమార్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం మెమెశీటో, ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందజేయాలన్నారు. ప్రజల సమస్యల పైన సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న కువిప్లవ జోహార్లు

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ స్థానిక మండల కార్యదర్శి జి సక్రు.

**(పగడాల రామారావు ప్రజాతిర్పు గార్ల మండల ప్రతినిధి )జులై 3**



జీవిత నేపథ్యం ,విప్లవ ప్రస్థానం అసలు పేరునాగన్న. “అరుణోదయ” అనేది ఆయన ఇల్లు, ఇంటి పేరు. 60 ఏళ్ల విప్లవ జీవితం ఇంటిని వదిలేసిఅరుణోదయ సంస్థనే ఇంటిపేరు చేసుకున్నాడు. ఆస్తి లేని కమ్యూనిస్టులి: 60 ఏళ్ల సుదీర్ఘ విప్లవ జీవితంవ్యక్తిగత ఆస్తి లేని అసలు సిసలైన కమ్యూనిస్టుతలదాచుకోవడానికి ఇల్లు కూడా లేక రోడ్డు పక్కన పార్టీ బ్యానర్లతో గూడు కట్టుకొని బతికిన నిఖార్సయిన యోధుడు కామ్రేడ్ నాగన్న మరణం విప్లవ ఉద్యమానికి ముఖ్యంగా సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు పార్టీకి . తీరని నష్టం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు అన్నారు. కామ్రేడ్ నాగన్న అనారోగ్యంతో ఉన్నప్పుడు పరామర్శించడానికి వెళ్లిన వారిలో కామ్రేడ్ బండారి ఐలయ్య కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు కామ్రేడ్ సక్రు యాకన్న తదితరులు ఉన్నారుకామ్రేడ్ నాగన్న విప్లవ జోహార్లు. జీ సక్రు



## కల్లూరులో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో

**కోరుట్ల జూలై 03 (ప్రజాతీర్పు)**

మండలంలోని కల్లూరు గ్రామంలో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలించి, నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా పలు సూచనలు చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్నేని లత--రమేష్, ఉప సర్పంచ్ జంగ స్వామి, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేని శైలజ, సంకే స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్ది రాజు, గ్రామ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## మంథనిలో సమైర ఎనర్జీ సొల్యూషన్స్ ప్రారంభం.. పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు

**మంథని, జూలై-03 (ప్రజాతీర్పు)**



మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త ఆర్ల వినీత్ నూతనంగా ఏర్పాటు చేసిన సమైర ఎనర్జీ సొల్యూషన్స్ సంస్థను శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలు ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. నూతన ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు వస్తున్న యువతకు ప్రభుత్వం, సమాజం సహకారం అందించాలని సూచించారు. సమైర ఎనర్జీ సొల్యూషన్స్ సంస్థ విజయవంతంగా ముందుకు సాగి, మరింత మంది యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ సంస్థ నిర్వాహకుడు ఆర్ల వినీత్‌కు మరియు బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ల నాగరాజు, మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సైలేందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జీ అరెల్లి కిరణ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాంటీబయాటిక్స్ విచ్చలవిడి వాడకం

జలుబు వచ్చిందా? కాస్త ఒళ్లు వెచ్చబడిందా? గొంతులో గిలగిలలాడుతోందా? మన తెలుగు ఇళ్లలో వెంటనే గుర్తొచ్చే అపర మేధావి ఆలోచన ఒకటి ఉంటుంది. డాక్టర్ దగ్గరకు వెళ్తే ఫీజు దండగ, టైం వేస్ట్ అనుకుంటూ టక్కున వీధి చివర ఉన్న మెడికల్ షాపునకు పరిగెత్తడం! భయ్యా, కిందటి సారి వాడిన ఆ ఎర్రటి మాత్ర ఒకటి ఇవ్వవా అంటూ నోటికొచ్చిన పేరు చెప్పి యాంటీబయాటిక్స్ కొనేస్తుంటారు. ఏ జబ్బుకు ఏ మందు వాడాలో కనీస అవగాహన లేకుండా, సొంత వైద్యంతో యాంటీబయాటిక్స్‌ను మింగేయడం ఇవాళ మన సమాజంలో ఒక ఫ్యాషన్‌గా, అలవాటుగా మారిపోయింది. కానీ, పైకి అమాయకంగా కనిపించే ఈ అలవాటు, మన భవిష్యత్తు తరాల పాలిట ఒక తీరని శాపంగా, పెను ప్రమాదంగా మారుతోందని ఎంతమందికి తెలుసు? చాలామంది యాంటీబయాటిక్స్‌ను అన్ని రోగాలనూ నయం చేసే ఒక సర్వరోగ నివారిణిగా, మ్యాజిక్ మాత్రగా భావిస్తారు. కానీ వాస్తవం అది కాదు! బ్యాక్టీరియా వల్ల శరీరంలో వచ్చే ఇన్ఫెక్షన్లను తుడిచిపెట్టడానికి మాత్రమే ఈ మందులను శాస్త్రవేత్తలు సృష్టించారు. వైరస్ల వల్ల వచ్చే సాధారణ జలుబు, ఫ్లూ, దగ్గు వంటి సమస్యలపై ఇవి పైసా ప్రభావం చూపవు. అయినా సరే, సమాజంలో అవగాహన లేమితో వీటిని మింగేయడం శాస్త్రీయంగా తీవ్రమైన తప్పిదమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన సమాజంలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం నాలుగు ప్రధాన రూపాల్లో చాపకింద నీరులా విస్తరిస్తోంది. డాక్టర్ చీటీ (ప్రిస్క్రిప్షన్) లేకుండా నేరుగా మందుల దుకాణాల్లో కొనుగోలు చేయడం. డాక్టర్ ఐదు లేదా ఏడు రోజులు మందులు వాడమని చెబితే, రెండు రోజుల్లో కాస్త ఉపశమనం కలగగానే కోర్సును మధ్యలోనే ఆపేయడం. పశుపోషణ, కోళ్ల ఫారాలు, వ్యవసాయ రంగాల్లో జీవాలు త్వరగా పెరగడం కోసం అవసరానికి మించి యాంటీబయాటిక్స్ వాడటం. కొన్నిసార్లు ఆసుపత్రుల్లో కూడా వైద్యులు ముందుజాగ్రత్త చర్యగా అవసరం లేకపోయినా వీటిని రోగులకు సిఫార్సు చేయడం. ఈ విచ్చలవిడి దుర్వినియోగం వల్ల పుట్టుకొచ్చిన ఒక భయంకరమైన రాక్షస రూపమే “యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్” మనం పరిమితికి మించి యాంటీబయాటిక్స్ వాడినప్పుడు, మన శరీరంలోని బ్యాక్టీరియాలు ఆ మందులను తట్టుకునేలా తమ జన్యురూపాన్ని మార్చుకుని, మరింత బలపడతాయి. అంటే, ఒకప్పుడు ఒక చిన్న మాత్రతో నయమైన ఇన్ఫెక్షన్, ఇప్పుడు ఎంతటి శక్తివంతమైన మందు వేసినా లొంగకుండా



డా .సూర్యదేవర రామకృష్ణ , 9490754169

మొండిగా మారిపోతుందన్నమాట. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఈ పరిణామాన్ని మానవాళికి పొంచి ఉన్న అతిపెద్ద ముప్పుగా ప్రకటించింది. ఈ విధంగా మందులకు లొంగని బ్యాక్టీరియాలను వైద్యభాషలో సూపర్‌బగ్స్ అంటారు. ఇవి గనుక విజృంభిస్తే, భవిష్యత్తులో చిన్నపాటి న్యుమోనియా లేదా సాధారణ శస్త్రచికిత్సలు కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అనవసరంగా యాంటీబయాటిక్స్ మింగడం వల్ల కేవలం రోగకారక క్రిములే కాదు, మన శరీరంలో జీర్ణక్రియకు సహాయపడే మేలు చేసే మిత్ర బ్యాక్టీరియాలు కూడా సర్వనాశనమవుతాయి. దీనివల్ల తీవ్రమైన జీర్ణకోశ సమస్యలు, రోగనిరోధక శక్తి క్షీణించడం వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. అంతేకాకుండా, భవిష్యత్తులో ప్రాణాపాయ స్థితిలో నిజంగా యాంటీబయాటిక్స్ అవసరమైనప్పుడు, సదరు మందులు మన శరీరంపై అస్సలు పనిచేయవు. ఇది చికిత్సను మరింత క్లిష్టతరం చేస్తుంది. ఈ రెసిస్టెన్స్ వల్ల రోగాలు త్వరగా నయం కావు. ఫలితంగా ఆసుపత్రుల్లో ఎక్కువ రోజులు గడపాల్సి వస్తుంది. సాధారణ మందులు పనిచేయవు కాబట్టి, అత్యంత ఖరీదైన, హై-డోస్ మందులను వాడాల్సి వస్తుంది. ఇది మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేస్తుంది. దేశ ఆరోగ్య రక్షణ వ్యవస్థపై కూడా ఇది మోయలేని భారంగా మారుతుంది. ఈ విపత్కర పరిస్థితిని అరికట్టడానికి యుద్ధప్రాతిపదికన కొన్ని కీలక చర్యలు చేపట్టాలి. ప్రిస్క్రిప్షన్ లేనిదే యాంటీబయాటిక్స్ అమ్మకూడదనే నిబంధనను ఫార్మసీలు కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. వైద్యులు కూడా కేవలం అవసరమైనప్పుడు, నిర్ధారణ పరీక్షల తర్వాతే యాంటీబయాటిక్స్ రాసే సంస్కృతిని అలవర్చుకోవాలి. పాఠశాలలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక అవగాహన సదస్సుల ద్వారా యాంటీబయాటిక్స్ సరైన వాడకంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. పశుసంవర్ధక, కోళ్ల ఫారాల రంగాల్లో యాంటీబయాటిక్స్ వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించాలి. యాంటీబయాటిక్స్ అనేవి సైన్స్ మానవాళికి ప్రసాదించిన అద్భుతమైన సంజీవని లాంటివి. వాటిని అమూల్యమైన వరంలా కాపాడుకోవాల్సింది పోయి, ఇష్టమొచ్చినట్లు వాడితే భవిష్యత్తులో ఒక చిన్న గాయానికి కూడా ప్రాణాలు కోల్పోయే చీకటి రోజుల్లోకి మనం వెళ్ళిపోతాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. సొంత వైద్యానికి స్వస్తి పలుకుదాం, డాక్టర్ సలహా మేరకే మందులు వాడుదాం. ఇవాళ మనం చూపే విచక్షణే రేపటి తరం భవిష్యత్తుకు రక్షణ కవచం. అవగాహనతో కూడిన వాడకమే ఆరోగ్యానికి అసలైన శ్రీరామరక్ష అనే నినాదాన్ని ప్రతి ఇంటికీ చేరవేద్దాం!

# జీవో-17ను వెంటనే రద్దు చేయాలి

- ప్రశ్నించినందుకే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను టార్గెట్ చేస్తున్నారు: దాసరి ఉష
- పెద్దపల్లిలో బీఆర్ఎస్ నిరసన.. నాయకుల అరెస్ట్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 3**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్--17ను వెంటనే రద్దు చేయాలని, అది వేలాది మంది చిన్న తరహా కాంట్రాక్టర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం పెద్దపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు ఆమెతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫారాలు, నోట్‌బుక్కులు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ, పోక్సో వ్యవహారాల్లో ప్రభుత్వంపై వస్తున్న విమర్శల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆయన భద్రతను కుదించారని విమర్శించారు. ఆయన సతీమణి లక్ష్మీ భాయిని ప్రాధాన్యత లేని పోస్టుకు బదిలీ చేయడం కూడా రాజకీయ కక్షసాధింపులో భాగమేనని పేర్కొన్నారు. చిన్న కాంట్రాక్టర్లకు తీవ్ర నష్టం జీవో--17 అమలుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 వేల మంది చిన్న తరహా కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని దాసరి ఉష ఆందోళన వ్యక్తం చేశారు. గత 15 ఏళ్లుగా గురుకుల పాఠశాలలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తూ జీవనం సాగిస్తున్న చిన్న కాంట్రాక్టర్లను ప్రభుత్వం రోడ్డున పడేస్తోందని విమర్శించారు. టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనకుండా కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. చిన్న వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జీవో--17ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన.. అరెస్టులు రేవంత్ రెడ్డి ప్రభుత్వ కక్షసాధింపు రాజకీయాలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని దాసరి ఉషతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీరం రవి, బండ నిఖిల్, అజీమ్, కన్నం శ్రావణ్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల 1వ తేదీన కోల్ మైన్స్ పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేయాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య



**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల, మండల్) జూన్ 3**

సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ ప్రతినెల 1వ తారీఖున వారి వారి ఖాతాలలో జమ చేయాలి లేనిచో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని లోని సీ.ఎం.పి.ఎఫ్. కార్యాలయం ఎదుట ఆందోళన ధర్నా కార్యక్రమాలు చేపడతాం సింగరేణి వ్యాప్తంగా పదవి విరమణ చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రతినెల 1వ తారీకు రోజునే ఆయా బ్యాంకు లల్లో విశ్రాంత ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో కోల్ మైన్స్ పెన్షన్ డబ్బులు జమ చేయవలసిన (దన్ బాద్) లోని సీ.ఎం.పి.ఎఫ్ అధికారుల నిర్లక్ష్యం అలసత్వం వల్ల ఎస్. బి. ఐ. బ్యాంకు లో ఖాతాలు కలిగి ఉన్న వేలాది సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బొగ్గు పెన్షన్ దారులకు 3/7/2026 ఉదయం 10:30 గంటల వరకు కూడా పెన్షన్ వారి బ్యాంకు ఖాతాలలో జమ కాలేదనే విషయాన్ని సీఎం పిఎఫ్ అధికారుల దృష్టికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తీసుకెళ్లడం జరిగింది విషయాన్ని విశ్రాంత ఉద్యోగులు గమనించాలని,వచ్చే నెల నుండి ఒకటవ తేదీనే సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని లేని యెడల సీ.ఎం.పి.ఎఫ్.కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సీ.ఎం.పీ.ఎఫ్. అధికారులకు తెలియజేయడం జరిగినది.ఈ రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్. బి. ఐ. మెయిన్ బ్యాంక్ ఎదుట నిరసన తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య నాయకులు భూపతి లక్ష్మణ్,సంఘం రామ్ చందర్,ఇక్బాల్ హుస్సేన్,రామ్ బ్రహ్మం,రాజేశం తదితరులు పాల్గొన్నారు. సీ.ఎమ్.పీ.ఎఫ్. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, ప్రతినెల 1వ ,తారీఖున వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం వర్ధిల్లాలి.



## మంథని పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డిఇఓ శారద

- విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు

**మంథని, జూలై-03 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని గౌతమీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద, విద్యా పర్యవేక్షణ అధికారి డా. పి ఎం. షేక్ సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును పరిశీలించారు. మొదట గౌతమీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం అమలు, బోధన--అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులకు అక్కడికక్కడే అభ్యాస పరీక్ష నిర్వహించి వారి నేర్చుకునే స్థాయిని అంచనా వేశారు. అనంతరం బాలవాటిక విభాగాన్ని సందర్శించి చిన్నారుల అభ్యాస వాతావరణం, నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు ప్రాథమిక విద్యా లక్ష్యాల సాధనకు అవసరమైన సూచనలు చేశారు. తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభ్యాసాభివృద్ధి కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన--అభ్యసన ప్రక్రియను వీక్షించి, విద్యార్థులతో మాట్లాడి.. వారి అభ్యాస పురోగతిని తెలుసుకున్నారు. అక్కడికక్కడే అభ్యాస పరీక్ష నిర్వహించి ఫలితాలను సమీక్షించారు. మరియు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల అభ్యాస ఫలితాల పెంపు, అభ్యాసాభివృద్ధి కార్యక్రమం సమర్థవంతమైన అమలు, తరగతి గది బోధనలో నాణ్యత పెంపు, నిరంతర మూల్యాంకనం వంటి అంశాలపై చర్చించి పలు మార్గదర్శకాలు అందించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రణాళికాబద్ధంగా పనిచేసి విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మరింత మెరుగుపరచాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి శారద, విద్యా పర్యవేక్షణ అధికారి డా. పి ఎం. షేక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## అంబారిపేట ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గంగరాజు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)జులై 03:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం పాత కార్యవర్గం పదవి కాలం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బండారి గంగరాజు, ఉపాధ్యక్షులుగా గోగుల సురేందర్ లను సంఘ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే నియమిస్తామని నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు తెలిపారు.

## గడి పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కోరుట్ల జూలై 03 (ప్రజాతీర్పు)**



కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల (ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్), గడి--కల్లూరు రోడ్డులో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, దంత సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి తదుపరి చికిత్స కోసం కోరుట్ల సివిల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు తెలిపారు. వైద్య బృందానికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్తి సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధనలక్ష్మి, సుమలత, రాజ్ కుమార్, శ్రీనివాస్‌తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దిశా సమావేశంలో ముధోల్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సమీక్ష

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు భైంసా) జూలై 3**




నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో అదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు ముధోల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్, వైద్యం, విద్య తదితర కీలక రంగాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన మరమ్మతులు చేయడం, సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక న ద ం పా య ా ల న ం మెరుగుపరచి విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై వివరాలను సమావేశంలో వెల్లడించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎస్సీలో రాష్ట్ర పథకాల అనుసంధానానికి ఎంపీ కి టీసీవిడిఎస్ఎస్ వినతి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 3.**

జగిత్యాల జిల్లా దిశ సమావేశానికి శుక్రవారం విచ్చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ టీసీవీడిఎస్ఎస్ జగిత్యాల జిల్లా సభ్యులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎస్సీ -డిజిటల్ సేవా పోర్టల్‌లో అనుసంధానం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకు పైగా సీఎస్సీ కేంద్రాల ద్వారా కేంద్ర పథకాలను అందిస్తున్నామని, రాష్ట్ర పథకాలు మాత్రం 11 ఏళ్లుగా సీఎస్సీ లో లేవని వివరించారు. ఒకే వేదికపై అన్ని సేవలు అందుబాటులోకి తెస్తే గ్రామీణ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ఈ నిర్వాహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట తహసిల్దార్‌ను సన్మానించిన కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్

- గౌన్లవానికుంటను సర్వే చేసి కాపాడాలని వినతి

**జమ్మికుంట, జూలై 03 ప్రజాతీర్పు**

జమ్మికుంట నూతన తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్‌ను 5వ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్ సునీత అశోక్ వార్డు సమస్యలపై తహసిల్దార్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. 5వ వార్డు పరిధిలోని 'గౌన్లవానికుంట' భూమి రోజురోజుకూ ఆక్రమణలకు గురవుతోందని ఆమె తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించి కుంట భూమిని సర్వే చేయించాలని, స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి చుట్టూ బౌండరీ వాల్ నిర్మించాలని కోరారు. వార్డు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కుంట ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ వినతిపై తహసిల్దార్ గడ్డం సుధాకర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని, మండల సర్వేయర్ ను పంపి కుంట భూమిని సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు. సమస్యపై త్వరితగతిన స్పందించిన తహసిల్దార్‌కు కౌన్సిలర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అసెంబ్లీ సెక్రటరీ రోమాల రాజ్‌కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దాసరి రామ్మూర్తి, శివమణి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే నివాళులు

- అయిత మహేష్ మృతి పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర సంతాపం

**జమ్మికుంట, జూలై 03 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు అయిత మహేష్ అకాల మరణం పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం జమ్మికుంటలోని మహేష్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మహేష్ ఆత్మకు సద్గతులు కలగాలని ఆయన ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట నాయకులు పింగిలి రమేష్, తక్కలపల్లి రాజేశ్వరరావు, రామస్వామి, సంపత్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నారపాక రమేష్

**బీర్పూర్ జులై 3 (ప్రజా తీర్పు )**



బీర్పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరపాక రమేష్. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లే బాధ్యతను భుజాన వేసుకున్న మన ప్రియతమ నాయకులు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆశీస్సులతో... బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నారపాక రమేష్ అన్నకు హృదయపూర్వక అభినందనలు!మన ప్రభుత్వ పాలనలో బీర్పూర్ రూపురేఖలు మార్చేలా, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా మీరు సాగించే ప్రతి అడుగులో మేము సైనికుల్లా మీ వెంటే ఉంటాం. మీ నాయకత్వంలో, మన ఎమ్మెల్యే సహకారంతో బీర్పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిపత్యం ఖాయం!?దూసుకుపోదాం అన్న.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, చరిత్ర సృష్టించే దిశగా అడుగులు వేద్దాం!



## విద్యార్థులు భాషా నైపుణ్యాల పై పట్టు సాధించాలి

- మాస్టర్ మైండ్ స్కూల్స్ జోనల్ మేనేజర్ బాలకిషన్

**హుస్నాబాద్ జులై 03 (ప్రజాతీర్పు)**

విద్యార్థులు భాషా నైపుణ్యాలపై పట్టు సాధించాలని, మాస్టర్ మైండ్ స్కూల్స్ జోనల్ మేనేజర్ బాలకిషన్ అన్నారు. వినడం( లిజనింగ్), రాయడం( రైటింగ్), చదవడం( రీడింగ్), మాట్లాడడం( టాకింగ్) నేర్చుకోవాలన్నారు. తద్వారా భావ ప్రసార సామర్థ్యాలను పెంపొందించుకొని విద్యార్థులు తోటి స్నేహితులతో, ఇతరులతో స్పష్టంగా మాట్లాడగలుగుతారని చెప్పారు. శుక్రవారం హుస్నాబాద్ లోని మాస్టర్ మైండ్ స్కూల్ లో కమ్యూనికేషన్ లాంగ్వేజ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం( సి ఎల్ డి పి )కు ముఖ్యఅతిథిగా విచ్చేసి భాషా నైపుణ్యాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సి ఎల్ డి పి ప్రోగ్రాం ఇన్చార్జి మరియు ఇంగ్లీష్ టీచర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాట్లాడారు. విద్యార్థులు తమ భావాలను అభిప్రాయాలను స్నేహితులతో పంచుకోవడానికి అవసరమైన పదజాలం మరియు స్పష్టమైన వాక్య నిర్మాణాన్ని ఉపయోగించాలన్నారు. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఎదుటివారు ఏమను కుంటారో అనే న్యూనతా భావం విడిచిపెట్టి ఆత్మవిశ్వాసంతో మాట్లాడినట్లయితే విద్యార్థులు భాషపై పట్టు సాధించినట్లే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్యాంకులో డబ్బులు లేవు... కుర్చీల్లో సిబ్బంది లేరు...

- రైతులపై మేనేజర్ యాదగిరి దురుసు ప్రవర్తన... గంటల తరబడి పడిగాపులు కాస్తున్న వృద్ధులు, మహిళలు!

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్నసిరిసిల్ల జిల్లా) జూలై03**

కష్టపడి పండించిన వడ్ల పైసలు చేతికొచ్చాయన్న సంతోషం ఆ రైతన్నల్లో ఎంతోసేపు నిలవలేదు. బ్యాంకుకు వెళ్తే రూపాయి చేతికి అందక, అడిగితే సమాధానం చెప్పే నాథుడు లేక కోనరావుపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో రైతులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవలే వడ్ల డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో, వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు శుక్రవారం రోజున భారీ సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకుకు చేరుకున్నారు. అయితే, తీరా బ్యాంకు లోపలికి వెళ్లాక "డబ్బుల కొరత ఉంది" అంటూ సిబ్బంది చేతులెత్తేయడంతో రైతులు షాక్‌కు గురయ్యారు.మధ్యాహ్నం 12:30 గంటల సమయానికే బ్యాంకులో కనీసం సిబ్బంది కూడా సీట్లలో లేకపోవడం గమనార్హం. కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తుండడంతో.. "అసలు స్టాఫ్ అంతా ఎటు వెళ్లారు?" అని ఖాతాదారులు ప్రశ్నిస్తే, అక్కడ ఉన్న కొద్దిమంది సిబ్బంది "ఏమో చూడు" అంటూ అత్యంత బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం.. దూరప్రాంతాల నుండి ఆశతో వచ్చిన వృద్ధులు, మహిళలు, రైతులు బ్యాంకు చుట్టూ గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. తమ సమస్యను చెప్పుకుందామని వెళ్లిన ఖాతాదారుల పట్ల బ్యాంకు మేనేజర్ యాదగిరి అత్యంత దురుసుగా, అహంకారంతో ప్రవర్తిస్తున్నాడని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. కనీస మర్యాద లేకుండా, కష్టమర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ మేనేజర్ తీరుపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం... రైతులకు, వృద్ధులకు సేవలు అందించాల్సిన బ్యాంకు అధికారులు ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కోనరావుపేట యూనియన్ బ్యాంకులో నెలకొన్న నగదు కొరతను తీర్చడంతో పాటు, ఖాతాదారులను మానసిక క్షోభకు గురిచేస్తున్న మేనేజర్ యాదగిరిపై, విధులను నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతాంగం, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## భైంసా కేజీబీవీలో రూ.80.05 లక్షలతో అదనపు డార్మిటరీల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**(కపిల్ వాగ్మారే స్రవంతి ,ప్రజా తీర్పు భైంసా )జూలై 3**

భైంసా కేజీబీవీలో నాబార్డ్ పథకం కింద రూ.80.05 లక్షలతో వ్యయంతో భైంసా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) రెండో అంతస్తులో అదనపు డార్మిటరీల నిర్మాణానికి సంబంధించిన మిగిలిన నిర్మాణ పనులకు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాబార్డ్ పథకం ద్వారా చేపట్టిన ఈ అదనపు డార్మిటరీల నిర్మాణంతో విద్యార్థినులకు మరింత సౌకర్యవంతమైన వసతి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యార్థినుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు, కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి: పిడిఎస్ యూ

### విద్యార్థుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జులై 03**



ప్రభుత్వ జూనియర్ కళాశాల, వద్ద విద్యార్థులతో కలిసి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న చేపట్టనున్న దేశవ్యాప్త విద్యా బంద్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నేడు తెలంగాణలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలు కొనసాగుతున్నాయనీ,ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో వేలాది ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, సరిపడా బోధనా సిబ్బంది లేక విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయనీ, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, తాగునీరు, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను దోచుకుంటున్నాయనీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు బలవంతంగా విక్రయిస్తూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాయనీ, ప్రభుత్వం ఈ దోపిడీని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందనీ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, భద్రత, తగిన వసతులు కల్పించాలనీ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనీ, ఎన్ఈపీ-2020 పేరుతో విద్యను మరింత కార్పొరేటీకరించే విధానాలను నిలిపివేయాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.



## మాసాయిపేట్ మండల కేంద్రం లో పునర్నిర్మాణానికి నిర్మాణానికి నోచుకోని పోచమ్మ గుడి

- రాష్ట్రస్థాయి నాయకులు ఉన్న ఫలితం శూన్యం,తాతా ముత్తాతలు అయం నుండి గుడి అలాగే ఉంది.

**( వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జులై 3**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో చరిత్ర కలిగిన పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి నోచుకోకుండా శతాబ్దాలుగా రోడ్డు ప్రక్కన అలాగా బురద, దుమ్ము, దులిలో, ఉండి మన గ్రామాన్ని కాపాడుతుంది. మాసాయిపేట మండల కేంద్రనికి గొప్ప చరిత్ర ఉంది కానీ పోచమ్మ గుడి మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు . ఇది హైదరాబాదుకు 50 కిలోమీటర్ల లోపే ఉండడం గ్రామానికి జాతీయ రహదారి, రైల్వే మార్గాలు ఉన్నాయి అలాగే మన దగ్గర బంగారమ్మ, సాయిబాబా, విఠలేశ్వర స్వామి, హనుమాన్, రేణుక ఎల్లమ్మ, సంగమేశ్వర శివాలయం, జామా మసీద్, గంగమ్మ, దేవాలయాలు ఉన్నాయి దేవాలయాలు మంచి స్థితిలో దేవాలయాలు నిర్మాణం చేశారు కానీ మన ఊరుని కాపాడే పోచమ్మ తల్లి గుడి మాత్రం వర్షం వస్తే వర్షనీటిలో ఎండ వస్తే దుమ్ము ధూళి మధ్యలో పూజలు అందుకు అందుకుంటుంది. గ్రామంలో జరిగే ప్రతి శుభ కార్యక్రమానీ మన పోచమ్మ గుడి నుండి మొదలుపెడతాం అక్కడ పూజలు చేస్తే తలారి వాళ్లు ఈ యొక్క చిన్న గుడిలో ఇబ్బంది పడుతూనే అమ్మవారి సేవ చేస్తుంటారు కావున పోచమ్మ గుడి పునర్నిర్మానం చేస్తే గ్రామ ప్రజలు చుట్టుపక్కల వారు నిత్యం దర్శించుకుని అమ్మ దీవెనలు పొందుతారని ఈ శీర్షిక యొక్క ముఖ్య ఉద్దేశం. గతంలో మధుసూదన్ రెడ్డి సర్పంచ్ ఉన్న సమయంలో పునర్నిర్మాణం కోసం గ్రామ యువత పెద్దలు నిర్ణయించారు కానీ కారణమేమైందో ఆ పనులు అక్కడితోటే ఆగిపోయాయి. ప్రస్తుత సర్పంచ్ కృష్ణారెడ్డి ఈ గుడి గురించి పట్టించుకోని పునర్నిర్మాణం దిశగా ఆలోచింపజేయాలని ప్రతిరోజు పూజలు అందుకునేలా చేయాలని అ పోచమ్మకు వేడుకుంటున్న గ్రామ ప్రజలు.

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు.. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు వర్షాకాల సమావేశాలు!

ఈనెల 20 నుండి ఆగస్టు 13 వరకు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర రాజకీయ పోరు నెలకొనే అవకాశం ఉంది. నాలుగు వారాల పాటు జరిగే ఈ సమావేశాల్లో 19 సిట్టింగ్‌లు(సమావేశ రోజులు) ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అనేక ప్రాంతీయ పార్టీలలో రాజకీయ సమీకరణాలు మారుతుండటం, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు దూకుడుగా సిద్ధమవుతుండడంతో ఈ సమావేశాలు అత్యంత వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. సమావేశాలు ప్రారంభమయ్యే ముందే శివసేన(షిండే వర్గం)లో చేరిన ఆరుగురు శివసేన(యూబీటీ) ఎంపీలు, 20 మంది తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఎంపీల విలీనానికి సంబంధించిన అంశంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



## సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**రామడుగు, జూలై 3 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో శుక్రవారం నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ మధుకర్ సహజ వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ ఎరువుల వినియోగం, భూసారాన్ని కాపాడే విధానాలు, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. చొప్పదండి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి ఎన్. ప్రియదర్శిని మాట్లాడుతూ, సహజ వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యత కలిగిన దిగుబడులను సాధించవచ్చని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల వ్యవసాయ అధికారి ఎం. ప్రభావతి, వెలిచాల గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీషతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన కె తిరుపతి

- ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జులై 03**



కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసిశాలు వాతోఘనంగా సన్మానించారు.ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ లక్కినేని శ్యామ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులతో కలిసి శాలువాతో సన్మానించిశుభాకాంక్షలు తెలిపారుఅనంతరం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ – ప్రజల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ ఎస్ఐ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శికాలేప్రసాద్, సర్పంచులు,మండల.కాంగ్రెస్ పార్టీ నా యకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టుదలతో వేములవాడకు మరో 500 ఇండ్లు మంజూరు

- 18వ వార్డులో ఘనంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన చైర్మన్ పుల్కం రాజు
- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జులై 3**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సమాజంలోని నిరుపేద, అణగారిన వర్గాల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అక్షరాలా సాకారం చేస్తోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. వేములవాడ పట్టణ పరిధిలోని 18వ వార్డులో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ కొండ రాజశేఖర్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. రెండవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అద్భుతంగా ప్రసంగిస్తూ.. పేదవాడి సొంతింటి కల కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిజం కావాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ముఖ్య సంకల్పమని కొనియాడారు. మన వేములవాడ నియోజకవర్గ అభ్యున్నతికి, పట్టణ సమగ్ర వికాసానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అకుంఠిత దీక్ష, పట్టుదల వల్లే వేములవాడ పట్టణానికి రెండో విడత కింద అదనంగా మరో 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి వేములవాడ నిరుపేద ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే తపనకు ఈ నివాస గృహాల మంజూరే సజీవ సాక్ష్యమని కొనియాడారు. గత పాలకుల వలె కాకుండా, రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి సిఫార్సులు, అవినీతికి తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని చైర్మన్ స్పష్టం చేశారు. ?ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటి కూడా ఉండకూడదనే మహత్తర ఆశయంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కేయూ దూరవిద్య పీజీ, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో SDLCE స్టడీ సెంటర్
- పీజీ అన్ని సబ్జెక్టులు, డిగ్రీ అన్ని కోర్సులు అందుబాటులో కలవు
- సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం
- ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జులై 3**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య (ఎస్,డి,ఎల్,సి,ఈ) కేంద్రంలో పిజి మరియు డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2026-27లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను సెప్టెంబర్ నెల 15వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏ, ఎంకామ్ లో అన్ని సబ్జెక్టులలో చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు.

### సద్వినియోగం చేసుకోండి

దూర విద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో ఝఝఝ.ంఒశ్రీఝవఎబ.ఝశీ.ఱఅ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ తీసుకొని సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య స్టడీ సెంటర్లో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.



## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూలై 3 ప్రజా తీర్పు**

నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కుల బంధువులు జరుపుకునే శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మా తల్లి బోనాలు పండుగ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ,ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి ,జిల్లా కౌన్సిల్ నెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , పెరుమాండ్ల కోటి ,మురికి మనోహర్ ,యువమోర్చ నాయకులు అచ్చ దయాకర్ ,తిమ్మా పురం శివ ,మండల నాయకులు కొండ్లె రమేష్ ,కక్కెర్ల సమ్మయ్య ,కొనకటి రమేష్ ,ఈర్ల రవి ,జన్ను మధు ,కొలిపాక దేవేందర్ ,కొత్తపల్లి కార్తీక్ ,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## సరికొత్త పసిడి నగదీకరణ పథకం.. 2-3 వారాల్లో సవరించిన విధానాన్ని ప్రకటించనున్న కేంద్ర ప్రభుత్వం?

- కొత్త స్కీమ్‌లో బ్యాంకులతోపాటు జ్యుయెల్లర్లకూ భాగస్వామ్యం



బంగారం దిగుమతులకు కళ్లెం వేయాలని ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. సరికొత్త పసిడి నగదీకరణ పథకం (గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్-జీఎంఎస్)ను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే 2-3 వారాల్లో సవరించిన విధానాన్ని అమల్లోకి తెచ్చే వీలుందని ఓ ప్రముఖ జాతీయ దినపత్రిక కథనాన్నిబట్టి తెలుస్తున్నది. అయితే పునరుద్ధరించబడిన ఈ వెర్షన్‌లో ఈసారి జ్యుయెల్లర్స్‌నూ భాగస్వాముల్ని చేయనున్నట్టు సమాచారం. ఇంతకుముందు బ్యాంకులకే పరిమితం చేశారు మరి.

### ఏమిటీ పథకం?

పసిడి నగదీకరణ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని (నగలు, నాణేలు, కడ్డీలు ఇతరత్రా) గృహస్తులు ఈ స్కీమ్ ద్వారా బ్యాంకుల్లో డిపాజిట్ చేయవచ్చు. డిపాజిట్ కాలపరిమితినిబట్టి 2.25 శాతం నుంచి 2.50 శాతం వరకు వడ్డీ ఆదాయాన్నీ పొందవచ్చు. మెచ్యూరిటీ సమయంలో మళ్లీ బంగారంగానైనా లేదా దానికి సమాన విలువలో నగదునైనా డిపాజిటర్లు తీసుకోవచ్చు.

### ఎందుకీ పథకం?

బంగారం వినియోగంలో ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల్లో భారత్ కూడా ఒకటి. దేశీయ దిగుమతుల్లో ముడి చమురు తర్వాత స్థానం పసిడిదే. అయితే ఈ దిగుమతులన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరుగుతాయి. దీంతో విదేశీ మారకం కొరత ఏర్పడుతున్నది. పైగా దేశీయ కరెన్సీ రూపాయిపైనా ఒత్తిడి పెరుగుతున్నది. దీంతో దిగుమతుల్ని తగ్గించి కరెంట్ ఖాతా లోటు (క్యాడ్)ను అదుపులో పెట్టడానికి దేశంలోని ప్రజల వద్ద నిరుపయోగంగా ఉంటున్న పుత్తడిని వాడుకలోకి తేవాలని మోదీ సర్కార్ యోచించింది. అలా వచ్చిందే పసిడి నగదీకరణ పథకం. ఇందులో డిపాజిటైన బంగారాన్ని నగల తయారీదారులకు సరఫరా చేస్తే.. వారు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటారని, తద్వారా అలా మిగిలే విదేశీ మారకాన్ని ఇతర కీలక దిగుమతుల (ముడి చమురు, గ్యాస్, ఎరువులు ఇతరత్రా)కు వినియోగించుకోవచ్చన్నది ప్రభుత్వ ఆలోచన.

### కొత్త పథకంలో మార్పులేంటి?

పసిడి నగదీకరణ పథకం పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగానే పనిచేస్తున్నదని తెలుస్తున్నది. అలాగే కొత్తగా తెస్తున్న పథకం ద్వారా కనీసం ఈసారి 1,000 టన్నుల బంగారాన్నైనా సేకరించాలని భావిస్తున్నది. అందుకే ఈసారి బ్యాంకులతోపాటు జ్యుయెల్లర్స్‌నూ ఈ స్కీమ్‌లో ప్రధాన భాగస్వాములుగా చేయనున్నారని చెప్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి వీడియో కాన్ఫరెన్స్

- జిల్లా పోలీస్ కార్యాలయం నుండి హాజరైన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 3**



తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి.ఆనంద్ ఐపిఎస్ గారు ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయిలో పోలీసు అధికారుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల స్థితిగతులు అంతర్జాల నమోదు, సిసిటివి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష పోర్టల్ సద్వినియోగం, ఇంటి వద్ద నుండి కేసుల నమోదు, డయల్ 100 కాల్స్ పై పోలీసు స్పందన, పిర్యాదుల పట్ల పోలీసు సేవలు, కేసుల్లో నేరస్థులకు శిక్షల అమలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధులు నిర్వహణ మొదలగు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పని చేయాలని అన్నారు, కేసుల్లో పురోగతి ప్రతి అంశాన్ని అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు, కేసులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పోలీసు సేవలను వేగంగా అందించాలని అన్నారు. డయల్ 100 పిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పోలీసు విధులు నిర్వహణ డయల్ 100 పై స్పందన, బ్లూ కో, పెట్రో కార్ విధులు, కేసుల స్థితిగతుల అంతర్జాల నమోదులో, ఈ-సాక్షి పని తీరు మొదలగు అంశాల్లో అమలు చేస్తున్న ప్రణాళిక గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి గారితో పాటుగా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ రవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఐటి కోర్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, కమాండ్ అండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఉన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించడానికే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు

రాష్ట్ర నీటిపారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 3**

గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు నాణ్యమైన ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ బోర్డింగ్ విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల ఉ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో రూ 250 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడుతూ హుజుర్నగర్ నియోజకవర్గంలోని కొన్ని వేల మంది గ్రామీణ స్థాయి పిల్లలకు ప్రపంచ స్థాయి ఇంగ్లీష్ స్టాండర్డ్ బోర్డింగ్ హాస్టల్ సదుపాయంతో విద్యను అందించడానికి రూ. 250 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 2,500 మందివిద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి అన్ని వసతులు ఈ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగినదని గుత్తందారులు, ఇంజనీర్లు నిరంతరం పనులు చేస్తున్నారని, అట్టి పనులు పరిశీలించడానికి ఇక్కడికి వచ్చానని వచ్చే సంవత్సరం 2027 నాటికి పనులు పూర్తయి, 2027 అకాడమిక్ సంవత్సరంలో క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. సమావేశంలో హుజుర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఇంచార్జ్ తాసిల్దార్ స్రవంతి, ఆర్ అండ్ బి ఎస్సి సీతారామయ్య, గుతేదారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్

**వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూలై 3**

రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జోన్ పరిధిలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల, తాండూర్‌ను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ, గంజాయి,డ్రగ్స్‌తో పాటు ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని, అలాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఏదైనా సమస్య ఎదురైనా లేదా ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా పాఠశాల లేదా హాస్టల్ నుంచి వెళ్లిపోవడం వంటి తొందరపాటు నిర్ణయాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోరాదని హెచ్చరించారు. కష్టపడి చదువుకోవడం ద్వారానే ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించవచ్చని, తద్వారా ఆర్థికంగా ఎదగడంతో పాటు సమాజంలో గౌరవం, గుర్తింపు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ విజయాలతో తల్లిదండ్రులు, పాఠశాల, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఎస్.వి. కిరణ్ కుమార్,తాండూర్ సీఐ దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విదేశీ నిల్వలు మరింత డౌన్

ముంబై, జూలై 3 : విదేశీ మారకం నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. గత నెల చివరివారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 5.654 బిలియన్ డాలర్లు తరిగిపోయి 666.933 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. గతవారంలో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 150 మిలియన్ డాలర్లు తగ్గి 541.067 బిలియన్ డాలర్లుగా..గోల్డ్ రిజర్వులు 5.394 బిలియన్ డాలర్లు తగ్గి 102.536 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.




## బీవోబీ, జీఐసీలపై ఆర్బీఐ జరిమానా

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌లకు రిజర్వు బ్యాంక్ గట్టి షాకిచ్చింది. న్యాయమైన విధానాల నియమావళి, కేవైసీ నిబంధనలోని కొన్ని అంశాలను పాటించకపోవడంతో బీవోబీపై రూ.63.6 లక్షలు జరిమానా విధించిన సెంట్రల్ బ్యాంక్..జీఐసీపై రూ.3.1 లక్షలు విధించింది. ఖాతాదారుడితో బీవోబీ నిర్దిష్ట రుణ ఖాతాలపై ఒప్పందం కుదుర్చుకున్న వడ్డీరేటు కంటే అధిక వడ్డీని వసూలు చేసినట్టు ఆర్బీఐ గుర్తించింది. దీంతో బీవోబీ ఈ భారీ జరిమానా విధించింది.

# ఐటీ షేర్ల ధన్నుతో భారీగా లాభపడిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. ఐటీ రంగ షేర్లకు లభించిన మద్దతుతోపాటు అమెరికా ఉద్యోగ గణాంకాలు నిరాశావాదంగా ఉండటంతో ఫెడరల్ రిజర్వు ద్రవ్య పరపతి సమీక్షలో కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు లేకపోవడం సూచీలను లాభాల వైపు నడిపించాయి. ఇంట్రాడేలో 78 వేల పాయింట్ల పైకి చేరుకున్న 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతపు ట్రేడింగ్ ముగిసే సరికి 77,763.91 వద్ద స్థిరపడింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే 261.79 పాయింట్లు ఎగబాకింది. అలాగే మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 95.15 పాయింట్లు అందుకొని 24,270.85 వద్ద ముగిసింది. తీవ్ర ఒడిదుడుకుల మధ్య కొనసాగిన సూచీలు ఈ వారంలో లాభాల్లో ముగిశాయని, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు అమెరికా నిరుద్యోగ గణాంకాలు మదుపర్లను కొనుగోళ్ల వైపు నడిపించాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. భారత్-జపాన్ సమ్మిట్‌తోపాటు ఐటీ రంగ షేర్లు లాభాల్లో కదలాడటం కూడా కలిసొచ్చిందన్నారు. సూచీల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీ 5.79 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టెక్ మహీంద్రా 1.81 శాతం, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటాస్టీల్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో కదలాడాయి. కానీ, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టీ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా రియల్టీ 2.22 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, ఫోకస్డ్ ఐటీ 1.74 శాతం, ఐటీ 1.55 శాతం, హెల్త్‌కేర్ 1.31 శాతం, కమోడిటీస్, మెటల్, టెలికాం రంగ షేర్లు లాభపడగా..పవర్, క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, యుటిలిటీ, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు నష్టపోయాయి.

# ప్రిక్వార్టర్స్‌కు పోర్చుగోల్

- 2-1తో క్రొయేషియాపై థ్రిల్లింగ్ విక్టరీ
- చెరో గోల్ కొట్టిన రొనాల్డో, రామోస్‌క్రొయేషియా కొంప ముంచిన వార్





తన అద్భుత కెరీర్‌లో లోటుగా ఉన్న ఫిఫా ప్రపంచకప్‌ను సాధించే చివరి ప్రయత్నంలో ఉన్న పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో అందుకు మరో అడుగు ముందుకేశాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ పెనాల్టీ కిక్‌కు రొనాల్డో చేసిన గోల్.. ఆ జట్టు మరో స్టార్ ప్లేయర్ గొంకాలో రామోస్ హెడర్.. ఆఖర్లో క్రొయేషియా చేసిన గోల్ ఆఫ్‌సైడ్‌గా తేలడం పోర్చుగల్‌ను ప్రిక్వార్టర్ ఫైనల్ చేర్చాయి. గురువారం అర్ధరాత్రి ఉత్కంఠగా జరిగిన రౌండ్ ఆఫ్ -32 మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో క్రొయేషియాను ఓడించి ముందంజ వేసింది. ఫలితంగా 41 ఏండ్ల రొనాల్డో తన ఆరో వరల్డ్‌కప్‌లో మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవగా.. అనూహ్య పరాజయంతో క్రొయేషియా దిగ్గజం లూకా మోడ్రిచ్ తన ఐదో ఫిఫా టోర్నీని కన్నీళ్లతో ముగించాడు. ఈ హోరాహోరీ పోరులో ఇవాన్ పెరిసిచ్ 53వ నిమిషంలో గోల్ కొట్టి క్రొయేషియాకు తొలి ఆధిక్యం అందించగా.. 68వ నిమిషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను రొనాల్డో గోల్‌గా మలిచాడు. వరల్డ్‌కప్ నాకౌట్ రౌండ్‌లో తనకు ఇదే తొలి గోల్ కావడం విశేషం. ఇంజూరీ టైమ్‌లో 90ం4వ నిమిషంలో రామోస్ పోర్చుగల్‌కు విన్నింగ్ గోల్ అందించాడు. సోమవారం జరిగే ప్రిక్వార్టర్స్‌లో స్పెయిన్‌తో పోర్చుగల్ తలపడనుంది.

### హోరాహోరీ పోరు

గత రెండు వరల్డ్‌కప్స్‌లో ఫైనల్, సెమీఫైనల్ ఆడిన క్రొయేషియా... పోర్చుగల్‌తో నువ్వానేనా అన్నట్టు తలపడింది. ఆట ఆరంభం నుంచే ఇరు జట్లూ బంతిపై పట్టు సాధించేందుకు ప్రయత్నించాయి. కానీ, ఫస్టాఫ్‌లో గోల్ కొట్టలేకపోయాయి. విరామం తర్వాత క్రొయేషియా గేరు మార్చింది. నికోలా వ్లాసిచ్, స్టానిసిచ్ రైట్ ఫ్లాంక్ నుంచి ఇచ్చిన క్రాస్‌ను పెరిసిచ్ నెట్‌లోకి పంపడంతో ఆ జట్టు1-0తో నిలిచింది. ఇక్కడి నుంచి క్రొయేషియన్లు మరిన్ని దాడులు చేసినా.. పోర్చుగల్ గోల్ కీపర్ డియోగో కోస్టా ప్రత్యర్థులను సమర్థవంతంగా నిలువరించాడు. కోస్టాను బోల్తా కొట్టిస్తూ పీటర్ సుకిచ్ బంతిని నెట్‌లోకి పంపించినా రిఫరీ దాన్ని ఆఫ్‌సైడ్‌గా తేల్చాడు. ఈ దశలో వ్లాసిచ్ పోర్చుగల్ ఆటగాడు రెనటో వీగాను బాక్స్‌లో కిందపడేయడంతో వార్ (వీడియో అసిస్టెంట్ రిఫరీ) రివ్యూ తర్వాత రిఫరీ పెనాల్టీ ఇచ్చాడు. దీన్ని సద్వినియోగం చేసుకున్న రొనాల్డో కూల్‌గా గోల్ చేసి స్కోరు సమం చేశాడు. ఇక్కడి నుంచి క్రొయేషియా ఫార్వర్డ్స్ వరుస దాడులు చేశారు. కొన్నింటిని కోస్టా అడ్డుకోగా.. 80వ నిమిషంలో పీటర్ సుకిచ్ చేసిన గోల్‌ను రిఫరీ ఆఫ్‌సైడ్‌గా తేల్చాడు. నిర్ణీత సమయంలో ఇరు జట్లూ 1-1తో నిలవగా.. ఇంజూరీ టైమ్‌లో పోర్చుగల్ మళ్లీ జోరు పెంచింది. 94వ నిమిషంలో లియో అందించిన క్రాస్‌ను రమోస్ హెడర్‌తో నెట్‌లోకి కొట్టి 2-1తో ఆధిక్యం అందించడంతో గెలుపు ఖాయం అనుకొని ఆ జట్టు ఆటగాళ్లంతా సంబరాల్లో ముగినిపోయారు.

### ఆఖరి గోల్‌పై గోలగోల

ఆటలో అసలు డ్రామా చివరి నిమిషాల్లోనే మొదలైంది. రామోస్ గోల్ చేసిన కాసేపటికే 103వ నిమిషంలో పోర్చుగల్ బాక్స్‌లో మరియో పసాలిచ్ అందించిన పాస్‌ను జొస్కో గ్వర్డియోల్ నెట్‌లోకి పంపడంతో స్కోరు 2-2తో సమం అయింది. రొనాల్డో ముఖంలో నిరాశ కనిపించగా.. క్రొయేషియా ఆటగాళ్లు, స్టేడియంలోని ఆ జట్టు అభిమానులంతా పూనకాలు వచ్చినట్టు ఊగిపోయారు. కానీ, క్షణాల్లోనే వారి ఆనందం ఆవిరైంది.రెండున్నర నిమిషాల వార్ రివ్యూ తర్వాత పసాలిచ్ ఆఫ్‌సైడ్ పొజిషన్‌లో ఉన్నట్టు గుర్తించిన రిఫరీ ఈ గోల్‌ను రద్దు చేశాడు. ఆ జట్టు ప్లేయర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేయగా.. భారీ సంఖ్యలో క్రొయేషియా ఫ్యాన్స్ గ్రౌండ్‌లోకి వాటర్ బాటిళ్లను విసిరేయడంతో ఆటకు కాసేపు ఆటంకం కలిగింది. తిరిగి మొదలయ్యాక చివరి నిమిషాల్లో ఆధిక్యాన్ని కాపాడుకున్న రొనాల్డోసేన ప్రిక్వార్టర్స్‌లో అడుగు పెట్టింది. వార్ సమీక్ష క్రొయేషియాకు గుండెకోత మిగల్చడం ఇదే తొలిసారి కాదు. 2018 ఫైనల్లోనూ 'వార్' ఆ జట్టును దెబ్బకొట్టింది. నాడు ఫ్రాన్స్‌తో ఫైనల్లో ఇవాన్ పెరిసిచ్ బంతిని చేతితో తాకాడని వార్ సమీక్ష తర్వాత రిఫరీ 38వ నిమిషంలో ఫ్రాన్స్‌కు స్పాట్ కిక్ ఇవ్వడం అత్యంత వివాదాస్పద పెనాల్టీ నిర్ణయం అయింది. ప్రపంచకప్ నాకౌట్ రౌండ్‌లో గోల్ కొట్టిన అతిపెద్ద వయస్కుడిగా 41 ఏండ్ల 147 రోజుల క్రిస్టియానో రొనాల్డో రికార్డు సృష్టించాడు. ఫిఫా వరల్డ్‌కప్స్‌లో రొనాల్డోకు ఇది 11వ గోల్. నాకౌట్ స్టేజ్‌లో అతనికి ఇదే మొదటి గోల్. అత్యధిక వరల్డ్‌కప్ గోల్స్‌లో మెస్సీ (19 గోల్స్), ఎంబాపె (18) టాప్-2లో ఉన్నారు.



## స్పెయిన్ 16 ఏండ్ల తర్వాత

మాజీ చాంపియన్ స్పెయిన్ 16 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రిక్వార్టర్ చేరుకుంది. సౌదీ అరేబియా, ఉరుగ్వేపై విజయాల జోరు కొనసాగించిన ఆ జట్టు వరుసగా మూడో గెలుపుతో హ్యాట్రిక్ అందుకుంది. మికెల్ ఒయార్జబెల్ డబుల్ గోల్స్‌తో సత్తా చాటడంతో శుక్రవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో స్పెయిన్ 3-0తో ఆస్ట్రియాను చిత్తుగా ఓడించింది. 36, 89వ నిమిషంలో ఒయార్జబెల్ రెండు గోల్స్‌తో ఆకట్టుకోగా.. పెడ్రో పెరో 66వ నిమిషంలో ఓ గోల్ చేసి జట్టుకు ఘన విజయం అందించాడు. 2010లో ట్రోఫీ నెగ్గిన తర్వాత స్పెయిన్ ప్రిక్వార్టర్ దశకు చేరుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు తొలి వరల్డ్‌కప్ వేటలో ఉన్న స్విట్జర్లాండ్ 2-0తో అల్జీరియాను ఓడించి ప్రిక్వార్టర్స్ చేరింది. బ్రీల్ ఎంబెలో పదో నిమిషంలో జట్టుకు గోల్ అందించగా.. డాన్ ఎండొయియా 46వ నిమిషంలో మరో గోల్ సాధించాడు.



## టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో ఇంగ్లండ్

లండన్: సొంతగడ్డపై మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం అర్ధరాత్రి ముగిసిన మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ 40 రన్స్ తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. కెప్టెన్ నాట్ సివర్ బ్రంట్ (47 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్‌తో 75), మాజీ సారథి హీథర్ నైట్ (58) స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ఆతిథ్య జట్టు తొలుత 20 ఓవర్లకు 169/5 స్కోరు చేసింది. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 129/8కే పరిమితమైంది. ఒకదశలో 13 ఓవర్లకు 90/3తో గెలుపు దిశగా సాగిన సఫారీలు అనూహ్యంగా తడబడి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో వోల్వార్ట్ సేనకు మరోసారి నిరాశ తప్పలేదు.ఆదివారం జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాతో ఇంగ్లండ్ అమీతుమీ తేల్చుకోనుంది.

## రెండో స్థానంలో గుకేశ్



గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జాగ్రెబ్ అంచెలో వరల్డ్ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ర్యాపిడ్ విభాగంలో ఆరు రౌండ్లు ముగిసేసరికి సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాడు. గురువారం జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో తెల్లపావులతో ఆడిన గుకేశ్.. నెదర్లాండ్స్ ఆటగాడు అనీష్ గిరిని ఓడించి 7 పాయింట్లతో సెకండ్ ప్లేస్‌కు చేరుకున్నాడు. అలీరెజా (ఫ్రాన్స్) పది పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. 6 పాయింట్లతో ప్రజ్ఞానంద మూడో స్థానంలో నిలిచాడు.

# ఆ ముగ్గురిపై నజర్

**నేడు భారత్ -- ఇంగ్లండ్ రెండో టీ20**

**రా.7 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో**

పసికూన ఐర్లాండ్‌కు సిరీస్‌ను సమర్పించుకుని ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన భారత టీ20 జట్టు.. శనివారం హ్యారీ బ్రూక్ సేనతో రెండో టీ20లో తలపడనుంది. టాపార్డర్ బ్యాటింగ్ సమస్యలు టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తున్న వేళ.. ఈ మ్యాచ్‌లో అయినా సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ పుంజుకోవాలని టీమిండియా భావిస్తున్నది. ఐర్లాండ్ సిరీస్‌తో పాటు ఇంగ్లండ్‌తో తొలి టీ20లోనూ శాంసన్, ఇషాన్ దారుణంగా విఫలమయ్యారు. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆడించాలని డిమాండ్లు ఊపందుకుంటున్న తరుణంలో శాంసన్ ఇకనైనా మేల్కోకుంటే అతడిపై వేటు తప్పదు. ఇషాన్ మెడపైనా కత్తి వేలాడుతున్నది. ఈ ఇద్దరికి తోడు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ బ్యాటింగ్ అప్రోచ్‌పై మేనేజ్‌మెంట్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. మిడిల్ ఓవర్స్‌లో అతడు ఇన్నింగ్స్‌కు జోరు పెంచాల్సిన తరుణంలోనూ నెమ్మదిగా ఆడటం విమర్శలకు తావిస్తున్నది. గత 12 మ్యాచ్‌ల్లో తిలక్ 12 సిక్సర్లు మాత్రమే కొట్టడం గమనార్హం. తొలి టీ20 వర్షంతో రద్దు కాగా మాంచెస్టర్‌లో చిరుజల్లులు పడే ఛాన్స్ ఉన్నా ఈ మ్యాచ్ సజావుగా సాగే అవకాశం ఉంది.





## హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కెరీర్‌ను భ్రష్టు పట్టించింది అతనే.. అసలు విషయం చెప్పిన నిర్మాత

తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది ఆర్తి అగర్వాల్. కానీ ఎంత త్వరగా స్టార్ స్టేటస్ తెచ్చుకుందో అంతే త్వరగా ఫేడవుట్ అయిపోయింది. దీనికి తోడు వ్యక్తిగత సమస్యలు ఆర్తి అగర్వాల్ కెరీర్ ను మసకబార్చాయి. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన 'నువ్వు నాకు నచ్చావ్' సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఆర్తి అగర్వాల్. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది. యాక్టింగ్ పరంగా కూడా మంచి మార్కులు కొట్టేసింది. దీని తర్వాత స్టార్ హీరోలతో కలిసి సూపర్ హిట్ సినిమాల్లో నటించిందీ అందాల తార. మెగాస్టార్ చిరంజీవితో 'ఇంద్ర', మహేష్ బాబుతో 'బాబీ', బాలకృష్ణతో 'పల్నాటి బ్రహ్మనాయుడు', నాగార్జునతో 'నేనున్నాను', ప్రభాస్‌తో 'అడవి రాముడు', జూనియర్ ఎన్టీఆర్‌తో అల్లరి రాముడు, నరసింహుడు, తరుణ్ తో నువ్వు లేక నేను లేను, సోగ్గాడు, ఉదయ్ కిరణ్ తో నీ స్నేహం, రవితేజతో వీడు, వెంకీతో సంక్రాంతి, గోరింటాకు.. ఇలా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో కథానాయికగా చేసింది ఆర్తి.

## రచ్చ గెలిచేందుకు రంగం సిద్ధం



అంబాజీపేట మ్యారేజి బ్యాండు, లిటిల్ హార్ట్స్ చిత్రాలతో యువతరం మనసులు దోచింది తెలంగాణ ముద్దుగుమ్మ శివానీ నాగారం. ఇంట ఎట్లాగూ గెలిచింది. ఇక రచ్చ గెలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నది ఈ అందాలభామ. తమిళంలో టూరిస్ట్ ఫ్యామిలీ, విత్ లవ్ చిత్రాల ద్వారా అటు నటుడిగా, ఇటు దర్శకుడిగా కూడా గుర్తింపు తెచ్చుకున్న అభిషేక్ జీవంత్ హీరోగా, గౌతమ్ శివరామ్ దర్శకత్వంలో తమిళంలో రూపొందుతున్న చిత్రంలో శివానీ నాగారం కథానాయికగా ఎంపికైంది. యోగలక్ష్మి ఇందులో మరో కథానాయిక. డ్రామా కంపెనీ సమర్పణలో ఎ.బాలమురుగన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించిన ఓ వీడియోను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'తమిళంలో నేను చేస్తున్న తొలి సినిమా ఇది.



## ఆ సినిమాతో కెరీర్ పీక్స్.. కానీ ఒక్క ఘటనతో నా జీవితమే మారిపోయింది.. నభా నటేష్..



ప్రస్తుతం హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో ఫుల్ ఫాంలో ఉన్న హీరోయిన్ నభా నటేష్. ఇటీవల ఓ ఇంటర్వ్యూ తన కెరీర్‌లో రెండేళ్ల సుదీర్ఘ విరామం గురించి వివరించారు. మెట్లపై నుంచి జారిపడి భుజం ఎముకలు విరిగిపోవడంతో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఈ గాయం నుండి కోలుకోవడానికి సమయం పట్టిందని, అది తనను వ్యక్తిగతంగా మరింత బలోపేతం చేసిందని నభా పేర్కొన్నారు. నాగబంధం వంటి చిత్రాలతో మళ్లీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె వెల్లడించారు. హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి కాంబోలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. కానీ అదే సమయంలో అనుహ్యంగా సినిమాలకు దూరమయ్యింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020